క్లుప్తంగా

ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయాలి

భట్టిప్రోలు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంత్యుత్సవాన్ని పురస్కరించుకుని భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 14 నుంచి మే 15 వరకు నిర్వహించ తలపెట్టి ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు కోరారు. బుధవారం భట్టిప్రోలులోని సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ఏకపక్ష నియంతృత్వ విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా నెల రోజుల పాటు ప్రజా చైతన్య యాత్రలకు సీపీఐ జాతీయ సమితి పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈనెల 14 నుంచి 30 వరకు సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రజా చైతన్య ప్రచార యాత్రలను నిర్వహిస్తామని వివరించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు జి.బాలాజీ, వేమూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మే 13న జాతీయ లోక్ అదాలత్

రేపల్లె రూరల్: పట్టణంలోని సబ్‌కోర్టు హాలులో మే 13న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై ఈనెల 15న రేపల్లె పట్టణ, రూరల్ సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాతీయ లోక్ అదాలత్‌లో కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించి కక్షిదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు.

కర్లపాలెంలో విద్యుత్ తనిఖీలు

కర్లపాలెం: విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని బాపట్ల విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.ఆంజనేయులు తెలిపారు. కర్లపాలెం మండలంలో బుధవారం విద్యుత్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆంజనేయులు మాట్లాడుతూ మొత్తం 86 మంది సిబ్బందితో 43 గ్రూపులుగా ఏర్పడి 3,500 విద్యుత్ సర్వీసులు తనిఖీ చేసినట్లు చెప్పారు. నిబంధనలు పాటించని వినియోగదారులను గుర్తించి రూ.4.31 లక్షలు అపరాధ రుసుము వసూలు చేశామని వెల్లడించారు. తనిఖీలలో విద్యుత్ విజిలెన్స్ ఏడీఏ సురేంద్ర, విద్యుత్ ఏఈలు, కుమార్, కోటేశ్వరరావు, పొన్నూరు, బాపట్ల, చెరుకుపల్లి విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకం



అమర్తలూరు(వేమూరు): నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన అమర్తలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామస్తుల సహకారం ఉంటుందని మాజీ ఎంపీపీ మైనేని రత్న ప్రసాద్ తెలిపారు. అమర్తలూరు జిల్లా పరిషత పాఠశాలలో స్కాలర్‌షిప్ సాధించిన నలుగురు విద్యార్థులకు బుధవారం ఆయన రూ.1,116 చొప్పున ప్రోత్సాహకం అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నిరంజన్, నాదేళ్ల దివాకర్, కొత్తపల్లి భాస్కరరావు, గుత్తి కొండ శాంతకుమారి, పావులూరు మధు సూదనరావు, పావులూరు సాంబశివరరావు, పెరికల విజయ కుమారి, అమర్తలూరు వెంకయ్య, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థి కుటుంబానికి ఉపాధ్యాయుల సాయం



చావలి(వేమూరు): చావలి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థి చింతల జానకి రామ్ తండ్రి వీర శేఖర్ గుండె పోటుతో మరణించడంతో ఆ కుటుంబానికి గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం రూ.13,116 ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఎస్.ఆర్. మూర్తి, విద్యాకమిటీ చైర్మన్ శ్రీనివాసరరావు, బి.మరియదాసు, షేక్ బాజీ, కె.శివరామ కృష్ణ పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్ పరిశీలన



బాపట్ల అర్బన్: ఖాజీపాలెంలోని మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిట్టలవానిపాలెం మండల స్థాయి జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్‌ను రాష్ట్ర సమన్వయకర్త మేరీ సూసన్, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.పద్మారావు, మండల విద్యాశాఖ అధికారి వి.వెంకటేశ్వరరావు, ఏపీఎం సంతోష్, పంచాయతీరాజ్ ఏఈ, సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగనన్న



భట్టిప్రోలు మండలం జిలుగువారిపాలెంలో సీఎం జగన్ స్టిక్కర్‌కు దండం పెడుతున్న వృద్ధురాలు



భట్టిప్రోలు మండలం పెదపులివర్రులో..



బాపట్లలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

- ఇంటింటా జన నినాదం
- అట్టహాసంగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం

బాపట్ల/భట్టిప్రోలు: బాపట్ల, వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఇంటింటా వైఎస్సార్ సీపీ నాయకులకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. జయహో జగన్ అంటూ నినదించారు. బాపట్ల రామకృష్ణపురంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బందెల కిరణ్‌రాజు, జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య నాయకులు పులుగు చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్.రవికుమార్, పిట్టా రాజారావు తదితరులు పాల్గొన్నారు.

● భట్టిప్రోలు మండలం పెదపులివర్రులో జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమాన్ని ఎంపీపీ దావూరి వెంకట లలితకుమారి ప్రారంభించారు. పెదపులివర్రు పంచాయతీ పరిధిలోని జిలుగువారిపాలెంలో ఓ వృద్ధురాలు జగనన్న స్టిక్కర్‌కు దండం పెట్టి తన అభిమానాన్ని చాటుకుంది. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వైఎస్సార్ సీపీ నాయకులు దావూరి నాగమల్లేశ్వరరావు, తిరువీధుల బాలాజీ పాల్గొన్నారు. భట్టిప్రోలు మండలం ఓలేరులో సర్పంచ్ మేరుగ రంగారావు, ఎంపీటీసీ సభ్యురాలు నీలా సాంబమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. పల్లెకోనలో జరిగిన కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శేరు శ్రీనివాసరావు, పల్లెకోన, రాచూరు, ఆళ్లమూడి సర్పంచులు బొల్లెద్దు రాజమ్మ ప్రతాప్, జయవరపు రాధాకృష్ణమూర్తి, పెద్దిశెట్టి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు దున్నా తిరుపతిబాబు, మాజీ సర్పంచ్ మండవ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. భట్టిప్రోలు-1, 2 సచివాలయాల పరిధిలో జరిగిన కార్యక్రమాలలో జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వేమూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొతరపు విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, ఎంపీటీసీ సభ్యురాలు కొతరపు పద్మావతి, తలకొల యలమంద, వేల్పూరి బాలసుబ్రహ్మణ్యం, షేక్ అబ్దుల్ కరీమ్, పెరికల శ్యామ్, వేల్పూరి నాగేశ్వరరావు, దాసరి ఫణీంద్ర పాల్గొన్నారు.

● కర్లపాలెంలో గ్రామ సచివాలయ కన్వీనర్ షేక్ షంషీర్, వార్డు మెంబర్ షేక్ ఇమ్రాన్ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని గణపవరం, ఏట్రవారిపాలెం, చింతాయపాలెం గ్రామాల్లోనూ కార్యక్రమాలు జరిగాయి.

● రేపల్లె 9వవార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్‌చైర్మన్ తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, కౌన్సిలర్ బొలిశెట్టి సత్యనారాయణ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. 7వ వార్డులో కౌన్సిలర్ రెడ్డి శివశంకర్, 6వ వార్డులో కౌన్సిలర్ ఆకిశెట్టి భార్గవి, 17వ వార్డులో కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ, 18వ వార్డులో కౌన్సిలర్ అద్దేపల్లి వెంకటస్వామి, 24వ వార్డులో కౌన్సిలర్ బేతపూడి కోటేశ్వరరావు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. రేపల్లె మండలం పిరాట్లంకలో వైఎస్సార్ సీపీ రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, పోటుమెరకలో కాగితాల హనుమ ప్రసాద్, గుడ్డికాయలంకలో సర్పంచ్ ఉయ్యూరు శ్రీనివాసరావు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.

● కొల్లూరు జగ్జీవన్‌రామ్ కాలనీలో బుధవారం రాత్రి వైఎస్సార్ సీపీ యువజన విభాగం బాపట్ల జిల్లా అధ్యక్షులు మేరుగ చందన్ నాగ్ 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని చిలుమూరు, చినపులివర్రు, దోనేపూడి శివారు ఆలపాటినగరం గ్రామాల్లోనూ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు బుల్లా నవరత్నం, అమిరిశెట్టి శ్రీధర్, వైఎస్సార్ సీపీ నాయకులు అయిల సుబ్బారావు, కూచిపూడి మోషే, చిలకా ప్రకాశం, మునిపల్లి సురేష్, రాజేంద్ర, మార్బూరి గోపి, గాలి కీర్తి, పీకే లక్ష్మి, పీకే వెంకటప్పయ్య, చిమట సురేష్, గాలి వెంకటేశ్వరరావు, కొమ్ము గోపి, మాతంగి రత్నకుమార్, బాణాల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



కొల్లూరు జగజ్జీవన్‌రామ్ కాలనీలో పథకాల గురించి వివరిస్తున్న మేరుగ చందన్ నాగ్



భట్టిప్రోలు మండలం పల్లెకోనలో..



భట్టిప్రోలు-2 పరిధిలో..



కొల్లూరు మండలం చిలుమూరులో..



రేపల్లె మండలం పిరాట్లంకలో..



కర్లపాలెంలో..

హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగన్‌దే

వెల్లబాడు(వేమూరు): ప్రతి హామీనీ నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున చెప్పారు. వేమూరు మండలంలోని వెల్లబాడులో బుధవారం మంత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి నాలుగేళ్లలో ప్రతి ఇల్లూ పొందిన లబ్ధి గురించి వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందని, ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ సర్కారును మళ్లీ దీవించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ యల్లమాటి మోహన్, గ్రామ సర్పంచ్ వెల్లబాడు బుల్లియ్య, యార్డు చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, గాజుల భాను ప్రకాశ్, అద్దెపల్లి మోహన్, తాడి కొండ శ్రీనుబాబు, వెల్లబాటి గణేష్, బాల్లా శివయ్య, గాజుల నాగ శిరీష, ఈపూరు ప్రేమ, నంది పాగ వందనం, తోడేటి అనిల్, ఈపూరు గోపి, వెల్లబాటి రవి కిరణ్, బందిల సునీల్, ఈపూరు మోహన్, ఈపూరు శ్యామ్, యల్లబాటి పుష్పరాజు పాల్గొన్నారు.



వెల్లబాడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మేరుగ నాగార్జున

మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరం

బాపట్ల మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసన్న కుమారి

భట్టిప్రోలు: మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరమని బాపట్ల మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ప్రసన్న కుమారి తెలిపారు. భట్టిప్రోలులో బుధవారం వాహనాలను తనిఖీ చేసి తగిన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. ఆమె మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం, కాలపరిమితి దాటిన వాహనాలు నడపడం తగదన్నారు. వాహనదారులకు పలు సూచనలు చేశారు. ట్రాన్స్‌పోర్టు వెహికిల్ యజమానులు చెల్లించాల్సిన త్రైమాసిక పన్నును నిర్దేశిత సమయంలో చెల్లించాలని చెప్పారు. చెరుకుపల్లి, భట్టిప్రోలు, కొల్లూరు, అమృతలూరు మండలాల్లో 6కేసులు నమోదు చేసి రూ.80 వేలు అపరాధ రుసుం వసూలు చేసిట్లు ట్యాక్సులు, పర్మిట్లు, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని వాహనాలపై కేసులు నమోదు చేస్తామని వివరించారు. అందరూ నిబంధనలు పాటించాలని సూచించారు.



వాహనాలను తనిఖీ చేసిన బాపట్ల మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసన్నకుమారి

పాడి పరిశ్రమ లాభదాయకం

ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య

నగరం: రైతులకు వ్యవసాయం తర్వాత పాడిపరిశ్రమ లాభదాయకంగా ఉంటుందని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య చెప్పారు. మండలంలోని పూడివాడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం, గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన లేగదూడల అందాల పోటీలను బుధవారం ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. జిల్లా పశు వైద్యాధికారి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ పశుపోషకులకు ప్రభుత్వం సమీకృత దాణాను 70 శాతం, గడ్డి కత్తిరించే యంత్రాలకు 40 శాతం, గడ్డి విత్తనాలకు 75 శాతం రాయితీ ఇస్తున్నట్లు వివరించారు. అనంతరం లేగ దూడల అందాల పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి అధికారి డి.బాలశంకర్రావు, డీడీఏ కేదారేశ్వరావు, ఏడీఏ నాగేశ్వరావు, పూడివాడ పశువైద్యాధికారి కరిముల్లా, జూనియర్ వెటర్నరీ అధికారి బండి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



పూడివాడలో లేగదూడల అందాల పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీకృష్ణయ్య

యాజలి పుట్టలమ్మ కొలుపులు ప్రారంభం

కర్లపాలెం: యాజలి గ్రామదేవత శ్రీపుట్టలమ్మ అమ్మవారి కొలుపులు బుధవారం సాయంత్రం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 16న ఆదివారం తిరునాళ్ల నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. తిరునాళ్లలో భాగంగా ప్రధాన ఘట్టమైన శిడిమాను ఉత్సవాన్ని తిలకించేందుకు జిల్లాలోని పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. ఈనెల 12 నుంచి 18 వరకు అమ్మవారి కొలుపులు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. 12న బుధవారం అంకురార్పణ ఘటమహోత్సవంతో కొలుపులు ప్రారంభించారు. 14న అమ్మవారికి మల్లెపూలతో విశేష పూజలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తులకు అన్న సంతర్పణ చేస్తారు. ఐదో రోజు 16న తిరునాళ్ల సందర్భంగా శిడిమాను ఉత్సవం చేస్తారు. అమ్మవారి రథానికి ఉండే దూలానికి ఇనుప బోను ఏర్పాటు చేస్తారు. అనంతరం శిడిమానుకు ఉన్న ఇనుపబోనులో మేకపోతును ఉంచి భక్తుల సందర్శనార్థం గుడిచుట్టూ ప్రదక్షిణ చేయించి అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తారు. ఆరో రోజున 17న గ్రామస్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పిస్తారు. ఏడో రోజు 18న మలికొలుపులు నిర్వహణతో ఉత్సవాలు ముగుస్తాయి.



తిరునాళ్లకు సిద్ధమైన పుట్టలమ్మ అమ్మవారి ఆలయం

సంచార వైద్యశాల వాహనం ప్రారంభం

బాపట్ల అర్బన్ : ఉచితంగా పేదలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సేవాభారతి, మండల ఫౌండేషన్ సౌజన్యంతో అశ్విని సంచార వైద్యశాల వాహనాన్ని మండవ ఫౌండేషన్ చైర్మన్ మండవ ఆషాప్రియ బుధవారం ప్రారంభించారు. అనంతరం గుంటూరుకు చెందిన ప్రముఖ యూరాలజిస్ట్, సేవా భారతి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు డాక్టర్ కె.ఎస్.ఎన్.చారి అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య సేవలను పేదలందరూ ఉపయోగించుకుని ఆరోగ్యంతో ఉండాలని పేర్కొన్నారు. మానం మల్లీశ్వరి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. నీటి వృథాను అరికట్టాలని, మొక్కలు నాటాలని, భావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ గౌతమ్, డాక్టర్ శ్రీనివాస్, సేవా భారతి జిల్లా అధ్యక్షుడు జాగు శ్రీనివాస్, గడ్డం రామ కోటేశ్వరరావు, మామిడి రాజ శేఖర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్, మన్నవ బాల చంద్ర, ఉమా మహేశ్వర రావు, బాలాజీ, నవీన్, సేవా భారతి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సంచార వైద్యశాల వాహనం ప్రారంభిస్తున్న మండవ ఆషా ప్రియ తదితరులు

కామ్రేడ్ మాకినేనికి నివాళి

భట్టిప్రోలు: స్వాతంత్ర్య సమరయోధుడు, సీపీఎం సిద్ధాంతకర్త కామ్రేడ్ మాకినేని బసవపున్నయ్య 31వ వర్ధంతి పురస్కరించుకుని భట్టిప్రోలు సీపీఎం కార్యాలయ ఆవరణలో బుధవారం ఆయన చిత్రపటానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కృష్ణమోహన్ మాట్లాడుతూ బసవ పున్నయ్య జన్మించింది భట్టిప్రోలు మండలం ఓలేరు పంచాయతీ పరిధిలోని తూర్పుపాలెమని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలో చేరి అంచలంచెలుగా ఎదిగి పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా ఎదిగారని కొనియాడారు. ఆయన నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే వారని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జి.సుధాకర్, మండల కమిటీ సభ్యులు మురుగుడు సత్యన్నారాయణ, గోళ్ల నాగరాజు, బి.నాగమల్లేశ్వరరావు, ఆకురాతి శ్రీనివాసరావు, పప్పుల మనోజ్ కుమార్ తదితరుల పాల్గొన్నారు.



మాకినేని బసవపున్నయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

వేసవిలో కోళ్లను సరంక్షించుకోవాలి

పశువైద్యాధికారి బొర్రా లక్ష్మి రంజిత



భట్టిప్రోలు: వేసవి దృష్ట్యా వ్యాధుల నుంచి కోళ్లను సంరక్షించుకోవాలని, కొన్ని జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు సోకకుండా కాపాడుకోవచ్చని భట్టిప్రోలు పశువైద్యాధికారి బొర్రా లక్ష్మి రంజిత తెలిపారు. మంగళవారం ఆమె 'సాక్షి'తో మాట్లాడుతూ వయస్సు, జాతి, లింగ వర్గాల వారీగా కోళ్లను వేర్వేరు గదుల్లో ఉంచాలని పేర్కొన్నారు. వాటికి చల్లని, పరిశుభ్రమైన నీటిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, దాణా, నీటి తొట్టెలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని చెప్పారు. షెడ్‌లోకి గాలి, వెలుతురు బాగా ప్రసరించేలా చూడాలన్నారు. షెడ్ లోపల లిట్టరు తడిగా లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎలుకలు, పెంపుడు పావురాలు, చిలుకలు, అడవి పక్షులు వాటి వద్దకు రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. దాణా బూజు పట్ట కుండా చూసుకోవాలని, లిట్టరు తడి కాకుండా ప్రతి రోజూ సున్నం, సూపర్ ఫాస్ఫేట్‌ను చల్లుకోవాలని చెప్పారు. అన్నింటికీ ఒకేసారి టీకాలు వేయించాలని, ఆ తర్వాత విటమిన్ల టానిక్‌లు వాడాలని తెలిపారు. నట్టల నివారణ, బాహ్య పరాన్నజీవుల నిర్మూలనకు మందులు వాడుతుండాలని సూచించారు. యాంటీబయాటిక్స్‌ను ఎక్కువ రోజులు వాడితే కోళ్లల్లో పెరుగుదల లోపిస్తుందని పశువైద్యుని సలహా మేరకు వాడాలని సూచించారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత

భట్టిప్రోలు: భట్టిప్రోలు-1 సచివాలయ పరిధిలో అల్లూరు కాల్వకట్ట వద్ద నివసిస్తున్న యాదగిరి అంజమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వైఎస్సార్ బీమా ద్వారా మట్టి ఖర్చుల నిమిత్తం ఆమె కుటుంబ సభ్యులకు రూ.10వేలను సర్పంచ్ దారా రవికిరణ్మయి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పీజీ అరుణ్‌శాస్త్రి, మోర్ల కోటేశ్వరరావు, దారా చెన్నయ్య, వార్డు సభ్యురాలు గోలి సుధ, గోలి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చావలి(వేమూరు): చావలి గ్రామానికి చెందిన ఆత్మూరు సాంబశివరావు మరణించడంతో వైఎస్సార్ బీమా ద్వారా మట్టి ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.10వేలను బుధవారం జెడ్పీటీసీ గాజుల హేమలత బుధవారం అందజేశారు. వైఎస్సార్ బీమా ఆపన్నులకు వరమని పేర్కొన్నారు. త్వరలోనే బీమా పూర్తి మొత్తం వస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ విష్ణుమొలకల వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు గాజుల భానుప్రకాశ్, గోపాలం రాము, కూచిపూడి రవి,మాజీ ఎంపీటీసీ శిఖా దేవ సహాయం, కూచిపూడి సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.